





# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



## ఎన్నికల సభలో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

గత పాలకులు అభివృద్ధిని విస్మరించి వెనుక బాటుకు కారణ మయ్యారని, తనకు ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి పూచీ తనదని ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లాడ మండలం, బాలపేట్, అన్నారుగూడెం, బిల్లుపాడు గ్రామాలలో అయన మంగళవారం పర్యటించి ప్రసం గించారు. బాలపేట్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అన్నారుగూడెం చేరుకున్నప్పుడు ప్రజలు డప్పు చప్పుళ్లతో, కళాకారుల కోలా టాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్‌రావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో అన్ని పార్టీలకూ అవకాశం ఇచ్చిన ఓటర్లు మోసపోయారని, వచ్చే ఎన్నికలలో బీజేపీకి ఓటు వేసి తనకు అవకాశం కల్పిస్తే జిల్లాకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా నన్నారు. అనంతరం బిల్లుపాడు గ్రామస్థులతో మాట్లాడుతూ అయిదు వందల సంవత్సరాల అయోధ్య రామ మందిర కలను సాకారం చేసిన మహనీయుడు నరేంద్ర మోడీ గారని, మరోసారి బీజేపీకి అవకాశం ఇస్తే వచ్చే అయిదు సంవత్సరాలలో చేసే గణనీ యమైన అభివృద్ధి సాధించి భారత్ ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతారని అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ గుమ్మం తల్లాడలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ పర్యవేక్షణలో మండల అధ్యక్షులు ఆపద రామారావు నాయకత్వంలో పర్యటన మొదలయ్యింది. వీరితో పాటు పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ వీరంరాజ్లతో కలిసి మల్లారం గ్రామంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు, గ్రామంలో జై శ్రీరామ్ నినాదాలతో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, చావా కిరణ్ పాల్గొన్నారు.



### తాండ్ర వినోద్ రావు సమక్షంలో బీజేపీలోకి భారీగా చేరికలు

సత్తుపల్లి అసెంబ్లీ పరిధిలో ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారి ప్రచార పర్యటనకు విశేష స్పందన లభించింది. కల్లూరు మండలం పడమటి లోకవరం, పుల్లయ్య బంజర గ్రామాలలో అయన ఓటర్లను కలుసుకుని వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, వారికి ధర్మం పట్ల ఉన్న నిబద్ధతకు ఆకర్షితులై పడమటి లోకవరం గ్రామానికి చెందిన 150 మంది మహిళలు, యువకులు స్వచ్ఛందంగా బీజేపీ లో చేరారు. వారికి వినోద్ రావు గారు, ఇతర నాయకులు పార్టీ కండువా కప్పి సాదర ఆహ్వానం పలికారు. పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన పసుపులేటి సుబ్బారావు ఆధ్వర్యంలో 200 కుటుంబాలు వినోద్ రావు గారి సమక్షంలో బీజేపీ లో చేరారు. బుర్రి వెంకట రామారావు, వసిన్ని కిషోర్, నున్నా నర్సయ్య, అబ్బూరి శ్రీనివాస్, కురువెళ్ళ కృష్ణమ చారి, వంగల శ్రీను, తండు లక్ష్మణ రావు, శ్రీను, రంగు రవి, గంగవరపు పుల్లమ్మ, నరసమ్మ, పద్మావతి, లీలమ్మ, భద్రమ్మ, అంజయ్య, రాకేష్, తదితర కుటుంబాలు ఇందులో ఉన్నాయి. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తాండ్ర వినోద్ రావు ఎంపీగా గెలిచేవరకూ అహర్నిశలు శ్రమించి వారి గెలుపులో భాగమవుతామని చెప్పారు. వారిని స్వాగతించిన వినోద్ రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతదేశం రామరాజ్యంగా వెలుగొం దాలంటే కేవలం నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమవు తుందని అన్నారు. అనంతరం కల్లూరు మండలంలో వీధి వీధినా ప్రచారం చేస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బిజెపి నాయకులు అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ ప్రధాన కార్యదర్శి తుమ్మలపూడి పెద్ద పుల్లారావు గుండ పునిని అనిల్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆమనగంటి కృష్ణమోహన్ పాల్గొన్నారు.